

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news


PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 4 సంచిక : 18 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 11-06-2025









## అనంతపురం జిల్లా ఘటనపై చంద్రబాబు సీరియస్..

ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న రెండు అత్యాచార ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులకు సంబంధించి విచారణ వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్షపడేలా ..2వ పేజీలో

# అమానుష ఘటన..!!

## శ్రీసత్యసాయి జిల్లాలో దారుణం..!!

- ఎనిమిదో తరగతి చదువుతోన్న బాలికపై పలువురు వ్యక్తులు లైంగిక దాడి
- ఈ ఘటనకు సంబంధించి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం చేస్తున్న ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది
- బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు
- నిందితులపై ఫోక్సో యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటితోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు
- బాధితురాలుకు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించాం..
- బాలికకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశాం..ఈ ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్
- నిందితులను పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి

ఎనిమిదో తరగతి చదువుతోన్న బాలి కపై పలువురు వ్యక్తులు లైంగిక దాడి చేశారు. ఈ ఘటన ఆల స్యంగా వెలు గులోకి వచ్చిం ది. ఈ ఘటనకు సంబంధించి ఆరు గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడు గురు పరారీలో ఉన్నారు.

**పుట్టపర్తి :** శ్రీసత్యసాయి జిల్లాలోని రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో అమానవీయ ఘటన చోటు చేసుకొంది. దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం చేస్తున్న ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. అయితే ఈ అత్యాచారానికి పాల్పడిన నిందితుల్లో మైనర్ల నుంచి 50 ఏళ్ల పైబడిన వ్యక్తులు వరకు ఉన్నట్ల తెలుస్తోంది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..** ఏడుగుర్రాలపల్లెకు చెందిన ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఆ క్రమంలో ఆ బాలిక తల్లిదండ్రులు.. పంచాయతీ కోసం గ్రామ పెద్దల వద్దకు వెళ్లారు. దీంతో వారు సైతం ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో రెండు సార్లు ఆ బాలికకు అబార్షన్ సైతం చేయించారు. ఆ తర్వాత ఆ బాలిక కుటుంబాన్నిగుట్టుచప్పుడు కాకుండా కొండ గుట్టల్లో దాచారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఈ ఘటనపై రామగిరి పోలీసులు ఆరా తీశారు. అనంతరం దళిత బాలిక కుటుంబం జాడ కనిపెట్టి.. అనంతపురంలోని సత్య కేంద్రానికి వారిని తరలించారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రత్న ..2వ పేజీలో






## రాహుల్, ఖర్గేతో రేవంత్ భేటీ..

- మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ
- ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది
- పలువురు మంత్రుల శాఖల్లో మార్పు, ఇతర అంశాలపైనా చర్చలు
- మరోవైపు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై
- రెండు బహిరంగ సభలు నిర్వహించాలి..ఈ సభల తేదీలను ఖరారు చేయాలి
- తెలంగాణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సీఎంకు వారు దిశానిర్దేశం
- 11 ఏళ్ల మోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హైదరాబాద్:** ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సీఎం సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో క్యాబినెట్ విస్తరణ జరిగిన నేపథ్యంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై వారితో ఆయన చర్చిస్తున్నారు. పలువురు మంత్రుల శాఖల్లో మార్పు, ఇతర అంశాలపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై రెండు బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ సభల తేదీలను ఖరారు చేయాలని.. వీటికి హాజరుకావాలని ఖర్గే, రాహుల్ గాంధీని రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సీఎంకు వారు దిశానిర్దేశం చేశారు. 11 ఏళ్ల మోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

### కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు మాజీ సీఎం కేసీఆర్..

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.



## ఏపీకి చల్లని కబురు..!!

### వచ్చే 3 రోజులు ఉరుములతో భారీ వర్షాలు..

ముందస్తుగా మురిపించిన నైరుతి రుతుపవనాలు.. తెలుగురాష్ట్రాల్లో ప్రస్తుతం కాస్త నెమ్మదించాయి. దీంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకొని ఉష్ణోగ్రతలు పెరిగాయి. ముఖ్యంగా ఏపీలో వాతావరణ పరిస్థితులు విచిత్రంగా ఉన్నాయి. ఒకవైపు ఎండ.. మరోవైపు వానతో ప్రజలు సతమతమవుతున్నారు.

వాయువ్య ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉత్తర మధ్యప్రదేశ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మధ్య ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. వాయువ్య బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఉత్తర తీరప్రాంతం ఒడిశా, దక్షిణ గంగా తీర పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇప్పుడు ఉత్తర ఒడిశా, పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 & 5.8 కి.మీ ఎత్తుకు వెళ్లే కొద్ది దక్షిణం వైపుకు వంగి ఉంటుంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు గాలులు కోతగా దాదాపు 15ళీ ఉత్తర అక్షాంశంపు వెంబడి భారత ప్రాంతం మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1- 4.5 కి.మీ మధ్య కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : **ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం : ఈరోజు :-** తేలికపాటి నుంచి ..2వ పేజీలో

## అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని హత్య..

# నిందితుడి అరెస్టు...!!

### ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపింది

- తన్మయితో నరేష్‌కు మూడు నెలల క్రితం పరిచయం ఏర్పడింది
- నెల రోజులుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు...
- తనను పెళ్లి చేసుకోవాలంటూ నరేష్‌పై తన్మయి ఒత్తిడి చేసింది
- అప్పటికే నిందితుడికి వివాహం జరిగింది
- ఈ విషయం చెప్పినన్నటికీ తనను వివాహం చేసుకోవాల్సిందేనంటూ..
- తన్మయి పట్టుబట్టింది...రెండో పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని నరేష్...
- తన్మయిని తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు..
- ఇలాంటి ఘటనలను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది 2లో
- అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడి

**కమలానగర్ (అనంతపురం):** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిందితుడు నరేష్‌ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. జూన్ 3న అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయిని.. నిందితుడు నరేష్ బైక్‌పై తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు.



ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపింది. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వివరించారు. "తన్మయితో నరేష్‌కు మూడు నెలల క్రితం పరిచయం ఏర్పడింది. నెల రోజులుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. తనను పెళ్లి చేసుకోవాలంటూ నరేష్‌పై తన్మయి ఒత్తిడి చేసింది. అప్పటికే నిందితుడికి వివాహం జరిగింది. ఈ విషయం చెప్పినన్పటికీ తనను వివాహం

పల్లె సాక్షి

బుధవారం 11 జూన్, 2025

# అమానుష ఘటన..!!

**(మొదటిపేజి తరువాయి)** వెల్లడించారు. నిందితులపై ఫోక్సో యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటితోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామని.. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రత్న వివరించారు. ఇక ఈ అత్యాచార ఘటనను నిందితులు వీడియో సైతం తీశారని తెలిపారు. బాధితురాలుకు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. బాలికకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ రోజు అచ్చంపల్లి వద్ద నిందితులు తలారి మురళి, పడగొల్లు నందవర్ధన్, నాగరాజు, సంజీవ, రాజన్న, రంగన్నలను అరెస్ట్ చేశామన్నారు. అనంతరం వీరిని రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. మిగిలిన నిందితులను సైతం సాధ్యమైనంత త్వరగా అరెస్ట్ చేస్తామని జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. నిందితులను పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు.

### అనంతపురం జిల్లా ఘటనపై

## చంద్రబాబు సీరియస్..

**(మొదటిపేజి తరువాయి)** చూడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని, గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత బాలికపై రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ చిన్నారిపై అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం నాడు అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. అలాగే బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. చిన్నారికి పూర్తి భద్రత కల్పించామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు.

### అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని హత్య..

## నిందితుడి అరెస్టు...!!

**(మొదటిపేజి తరువాయి)** చేసుకోవాల్సిందేనంటూ తన్మయి పట్టుబట్టింది. రెండో పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని నరేష్.. తన్మయిని తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు" అని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఇలాంటి ఘటనలను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. నిందితులను అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించడమే కాకుండా ఆ కుటుంబానికి సంబంధించిన ఆస్తులు అటాచ్ చేయడం, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా నిలుపుదల చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## తిరుమల అడవుల్లో అగ్ని ప్రమాదం..

**శ్రీవారి పాదాలు, శిలాతోరణం దగ్గర చెలరేగిన మంటలు..**

**తిరుమల కొండల్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శ్రీవారిపాదాలు, శిలాతోరణం దగ్గర మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన టీటీడీ అధికారులు, ఫైర్ సిబ్బంది.. రెండు ఫైరింజన్లతో కష్టం మీద మంటలు అదుపు చేశారు. హటాత్తుగా జరిగిన ఈ అగ్నిప్రమాదంతో శ్రీవారి భక్తులు ఉల్కిపడ్డారు. శ్రీవారిపాదాలు, శిలాతోరణం ప్రాంతాల్లోని పచ్చని అడవి అగ్నికి ఆహుతైంది.**



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల శేషాచల కొండల్లో అగ్ని ప్రమాదం జరిగింది. శ్రీవారి పాదాలకు వెళ్ళే దారిలో ఉన్న కొండల్లో మంగళవారం మంటలు చెలరేగాయి. శిలాతోరణం, శ్రీవారిపాదాల దగ్గర అటవీ ప్రాంతలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ విషయంపై సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది.. వెంటనే ఫైరింజన్ల సాయంతో ప్రమాద స్థలానికి చేరుకున్నది. రెండు ఫైరింజన్ల సమయంలో అడవిలోని మంటలను నియంత్రించింది. అయితే అప్పటికే 100 మీటర్ల మేర అడవి అగ్నికి ఆహుతి అయ్యింది. అగ్ని ప్రమాదంతో ఆ మార్గంలో వెళ్తున్న భక్తులు భయాందోళనకు గురయ్యారు. అయితే మంటలు చెలరేగడానికి గల కారణాలు ఏంటనేదీ తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదం వెనుక ఏదైనా కుట్ర ఉందా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. శ్రీవారి భక్తులు తిరుమలకు అలిపిరి, శ్రీవారి పాదాలు ఈ రెండు ద్వారా నడుచుకుంటూ చేరుకుంటారు. ఈ శ్రీవారి పాదాలు పురాణాల ప్రకారం.. స్వయంగా శ్రీ వెంకటేశ్వర స్వామీ నడిచిన మార్గం అని.. మొదట కాలు పెట్టిన ప్రాంతం ఇదేనని నమ్మకం. శ్రీవారి పాదముద్రలే అందుకు సజీవ సాక్షం.. అందుకనే ఈ మెట్ల మార్గాన్ని శ్రీవారి పాదాలు అని అంటారని నమ్మకం. శ్రీవారి దర్శనానికి వెళ్ళే చాలా మంది భక్తులు ప్రకృతి సహజ అందాలను వీక్షించేందుకు అలాగే శ్రీవారి పాదాలను స్పశించి తక్కువ సమయంలోనే శ్రీవారి చెంతకు చేరుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో ఇక్కడకు వస్తారు. శ్రీవారి పాదాల చెంతకు యాత్రికులు టీటీడీ ఏర్పాటు చేసిన ఉచిత బస్సు లేదా ప్రైవేట్ టాక్సీల ఆర్టీసీ బస్సు, ఆటోల ద్వారా చేరుకోవచ్చు.

### కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు

## మాజీ సీఎం కేసీఆర్..

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి



బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది. ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుధీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు. కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానే అను చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ అంటూ చెప్పుకొచ్చింది. ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు వేయనుంది కమిషన్. 1. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. అప్పుడు సీఎంగా మీకు ప్రాథమికంగా వచ్చిన సమాచారం ఏంటి? 2. బ్యారేజీ కుంగిపోయిందన్న విషయం తెలియగానే అప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి? 3. బ్యారేజీ కుంగుబాటు తర్వాత ఎందుకని అక్కడికి ఎవరిని వెళ్లనివ్వకుండా రహస్యంగా ఉంచారు? 4. ఈ ప్రశ్నలతో పాటు కాళేశ్వరంలో ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఏంటి? 5. అప్పటి కేబినెట్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేదా? ఉంటే దానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?

**ఇలా కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక ప్రశ్నలు అడగనున్నారు కమిషన్ చీఫ్ పీసీ ఘోష్...** మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్‌కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్‌కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. జన సమీకరణతో పాటు కేసీఆర్ వెంట కమిషన్ కార్యాలయంలోకి కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు హరీష్ రావు విచారణ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందున్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ నుంచి సచివాలయం రోడ్డు వరకు పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇదిలావుంటే, ఇప్పటికే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ 200మందికి పైగా విచారించి ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలలో కొనసాగిన మాజీ సీఎస్.సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది. ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణతో కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకం పూర్తి కానుంది. మొత్తంగా కాళేశ్వరం విచారణ ఎపిసోడ్‌లో బుధవారం కేసీఆర్ ఎంక్వయిరీ బిగ్ డే గా మారనుంది.


# ఏపీకి చల్లని కబురు..!!

**(మొదటిపేజి తరువాయి)** ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

**రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:- ఈరోజు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.



**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ:- ఈరోజు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

### ఖాళీ కడుపుతో కొబ్బరి తింటే

## ఇన్ని లాభాలా..?

**కొబ్బరి.. దీనిని అనేక విధాలుగా ప్రతి ఇంట్లోనూ ఉపయోగిస్తుంటారు. కొబ్బరి నీళ్లు, కొబ్బరి కాయ, పచ్చికొబ్బరి, వంటకాలకు వాడే ఎండుకొబ్బరిని ఎక్కువగా వినియోగిస్తుంటారు. కానీ, కొబ్బరిలోని పోషకాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. ముఖ్యంగా పచ్చికొబ్బరిని ప్రతి రోజూ ఉదయాన్నే తీసుకుంటే బాడీకి ఎన్నో పోషకాలు అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పరగడుపునే పచ్చి కొబ్బరి తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..**




కొబ్బరిలో రాగి, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాదు.. ఇందులో ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, ఐరన్, మాంగనీస్, కాపర్‌లు ఉన్నాయి. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తింటే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి. కొబ్బరిలో రాగి, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాదు.. ఇందులో ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, ఐరన్, మాంగనీస్, కాపర్‌లు ఉన్నాయి. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తింటే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా శరీరానికి రోగనిరోధక శక్తి చాలా అవసరం. కొబ్బరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలు అంటువ్యాధులతో పోరాడే శక్తిని శరీరానికి ఇస్తుంది. పచ్చి కొబ్బరి శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా శరీరానికి రోగనిరోధక శక్తి చాలా అవసరం. కొబ్బరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలు అంటువ్యాధులతో పోరాడే శక్తిని శరీరానికి ఇస్తుంది. పచ్చి కొబ్బరి శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది. పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి. పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది.

## TGPSC కీలక నిర్ణయం..

**గ్రూప్2 నియామకాల తర్వాతే.. గ్రూప్3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్!**

తెలంగాణలో గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను వాయిదా వేస్తూ TGPSC కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 2 నియామక ప్రక్రియ పూర్తయిన తర్వాతే గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయాలని TGPSC నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది. బ్యాక్ లాగ్ పోస్టుల సమస్య రాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. తెలంగాణలో





1388 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించిన టీజీపీఎస్సీ మార్చి 15న ఫలితాలను విడుదల చేసింది. అయితే, ఈ రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను ఇటీవలే ప్రకటించింది. అయితే గ్రూప్-2 సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాతే గ్రూప్-3 వెరిఫికేషన్ చేయాలని అభ్యర్థుల నుంచి వినతి రావడంతో గ్రూప్-3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను వాయిదా వేస్తూ టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. పోస్టుల బ్యాక్ లాగ్ ఇబ్బంది రాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు కొత్త షెడ్యూల్ ను విడుదల చేయనున్నట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించింది. గ్రూప్ -3 పోస్టుల భర్తీకి పరీక్ష రాసిన అభ్యర్థుల్లో జనరల్ ర్యాంకింగ్ ఆధారంగా ధ్రువపత్రాల పరిశీలనకు అభ్యర్థులను టీజీపీఎస్సీ పిలిచింది. జూన్ 18 నుంచి జులై 7 వరకు రోజు రెండు సెషన్స్ లో ఎంపిక చేసిన అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు కమిషన్ ఆహ్వానించింది. జులై 9న రిజర్వ్ డే ప్రకటించింది. అయితే గ్రూప్ -3 సర్టిఫికెట్ వెరిఫికెషన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే గ్రూప్-2 లో సైతం ర్యాంకులు సాధించిన అభ్యర్థులు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ముందుగానే పోస్టుల ఎంపికపై వెబ్ ఆప్షన్ ఇవ్వాల్సి ఉన్నందున.. గ్రూప్ -2 సర్టిఫికెట్ వెరిపికేషన్ తర్వాతే గ్రూప్ -3 చేయాలని కోరారు. దీంతో బ్యాక్ లాగ్ పోస్టులు ఉండకుండా అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు గ్రూప్-3 వెరిఫికేషన్ ను కమిషన్ వాయిదా వేసింది. త్వరలోనే కొత్త తేదీలను వెల్లడించనున్నారు.

### పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న

## పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్

# కూన రవి కుమార్

**తిరుపతి జూన్ 10 :( పల్లె సాక్షి ప్రతినిధి):** మంగళవారం సాయంత్రం శ్రీ పద్మావతి సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.



పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 16 సంవత్సరాల తర్వాత పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ మొట్టమొదటిగా పనిచేయడం ప్రారంభించిందని, రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు గడిచిందని, ఈ 11 సంవత్సరాల లో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఒక సమావేశం కూడా నిర్వహించిన పరిస్థితి లేదని, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ అనేది స్టాట్యూటరీ కమిటీ అని ఈ కమిటీలో ఉన్న సభ్యులందరూ కూడా అందరికీ సుపరిచితులేనని అన్నారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీలోని సభ్యులందరూ ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ రాష్ట్రంలో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీల్లో 186 కంపెనీలు ఉన్నాయని,అందులో 3 యాక్ట్ బేస్డ్ కంపెనీలు, మరికొన్ని సొసైటీ యాక్ట్ ప్రకారం ఏర్పడిన కార్పొరేట్ కంపెనీలు, మరికొన్ని కంపెనీస్ యాక్ట్ ప్రకారం ఏర్పడినటువంటి కార్పొరేషన్లు ఉన్నాయని అన్నారు. ఇంకా పి.యు.సి పరిధిలో అటానమస్ బాడీస్ గా ఉన్నటువంటి యూనివర్సిటీస్ ఉన్నాయని అవి కూడా వీటి పరిధిలోకి వస్తాయని అన్నారు. 16 సంవత్సరాల తర్వాత ఈ కమిటీలను సభ్యులందరూ క్రియాశీలకంగా ఈ రోజున సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. గతంలో ఇలాంటి సమావేశం అమరావతిలో నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా ఈ కమిటీ తాలూకు విధివిధానాలను పరిశీలిస్తే అన్ని కంపెనీలకు సంబంధించి రివ్యూ చేయవచ్చునని తెలిపారు. కంపెనీ యొక్క పర్ఫామెన్స్, ఆడిట్ రిపోర్ట్ , ఎఫిషియన్సీ, కంపెనీ యాక్ట్ ప్రకారం ఏర్పడినటువంటి కంపెనీలు మరియు సొసైటీ ఆక్ట్ ప్రకారం ఏర్పడిన కార్పొరేషన్లకు సంబంధించిన ప్రతి కంపెనీ యొక్క వార్షిక నివేదికలు అసెంబ్లీ లో పొందుపరచాలని, ఈ రోజున ఏపీ ఎస్.పి.డి.సి ఎల్, తిరుపతి స్మార్ట్ సిటీ, టూరిజం, టి.టి డి ఈ నాలుగింటిపై రివ్యూ చేయడం జరిగిందనీ తెలిపారు. వీటన్నింటిపై త్వరలో లోతుగా చర్చ జరుపుతామని, అన్ని నివేదికలు తప్పని సరిగా అసెంబ్లీ లో స్పీకర్ గారి ముందుంచి లోటుపాట్లను సవరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపి.ఎస్.పి.డి.సి ఎల్ కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కనెక్షన్ లు ఉంటే అన్ని పూర్తి చేయాలని,కొత్తగా 53 వేల అగ్రికల్చర్ కనెక్షన్లు రాబోయే 3 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. మరి కొన్ని 33/11 kva సబ్ స్టేషన్ లు టైమ్ లిమిట్ లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్మార్ట్ సిటీ కి కేంద్ర ప్రభుత్వం కేటాయించి న గడువు 2025 మార్చి 31 న ముగిసిందని, స్మార్ట్ సిటీ పనులు అన్ని కూడా త్వరలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడిచిన 3 ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం షేర్ 50 శాతం మేర విడుదల చేయలేదని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన 2 ఆర్థిక సంవత్సర నిధులు పెండింగ్ లో పెట్టడం వలన అర్ధంతరంగా ఆగిపోయిందని అన్ని కూడా అసెంబ్లీ లో స్పీకర్ ముందు పొందుపరచి తిరుపతి స్మార్ట్ సిటీ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో టూరిజం ను అభివృద్ధి పరచాలని, ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి చాలా వరకు భూములు కేటాయించిందని, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధి చాలా తక్కువ ఉంది. కార్పొరేషన్ పరిధిని పెంచాలని అన్నారు అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చర్యలు చేపడుతామని అన్నారు. కార్పొరేషన్ పరిధి పెంచకపోతే రెవెన్యూ అంత కూడా లాస్ అవుతుందని అన్నారు. ఏదైతే ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్ లు నిరుపయోగంగా ఉన్నాయో వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం వచ్చే మార్గాలను వెతకాలని అన్నారు.

## తిరుపతి స్మార్ట్ సిటీలపై

# సమీక్షా సమావేశం

**తిరుపతి జూన్ 10 : (పల్లె సాక్షి ప్రతినిధి):** మంగళవారం ఉదయం శ్రీ పద్మావతి అతిథి గృహం సమావేశ మందిరంలో ఏ పి ఎస్ పి డి సి ఎల్, పర్యాటక శాఖ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ ల పై 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి 2024- 25 ఆర్థిక



సంవత్సరం వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులతో తో కలిసి చెర్మన్ కూన రవి కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించి సంబంధిత శాఖాధికారులకు దిశా నిర్దేశం చేసారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్. కూన రవి కుమార్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసి, మరింత మెరుగైన విద్యుత్ సేవలను అందించడం ద్వారా వినియోగదారుల సంతృప్త స్థాయిని పెంచాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన సందర్భంలో త్వరితగతన మరో ట్రాన్స్ఫార్మర్ను అమర్చాలనీ తెలిపారు.రోడ్లను ఆనుకుని విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో రోడ్ల విస్తరణకు ఆటంకాలు ఎదురవుతాయని వాటిని అధిగమించేందుకు వీలుగా ముందుగానే విద్యుత్ స్తంభాలను రోడ్డుకు కొద్దిగా దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో ఓవర్ లోడెడ్ ఫీడర్లను గుర్తించి, ఓవర్ లోడ్ సమస్యను అధిగమించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జె ఈ ఓ వీరబ్రహ్మం తదితరులు టీటీడీ నందు భక్తులకు టీటీడీ రోజూ వారి అందిస్తున్న సేవల గురించి పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులకు వివరించారు తిరుమల తిరుపతి దేవస్థానముల భూములను ఎక్కడ ఎక్కడ ఉన్నాయో గుర్తించి వాటిని దేవస్థానం వారు స్వాధీనం చేసుకోవాలి దెబ్బ తిన్న టీటీడీ కళ్యాణ మండపాలను గుర్తించి వాటిని మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ శాసనసభ్యులు ఆనంద రావు, ఈశ్వర్ రావు, గిడ్డి సత్యనారాయణ, వర్ల కుమార్ రాజ, వి వి కె ప్రసాద్, ఆర్ వి ఎస్ కె కె రంగారావు, శ్రావణ కుమార్, శ్రీమతి శిరీష, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుంభ రవి బాబు, ఇషాక్ భాషా, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకరేశ్వర్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎ పి ఎస్ పి డి సి ఎల్. సి ఎమ్ డి కె. సంతోష రావు, ఎ పి ఎస్ పిడి సి ఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అయూబ్ ఖాన్, డైరెక్టర్ టెక్నికల్ గురవయ్య, ఎస్ ఈ సురేంద్ర నాయుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆర్ డి రమణ ప్రసాద్, తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాజధాని మహిళలను కించపర్చిన వైసిపికి చెందిన వ్యక్తులను ,సాక్షి ప్రతినిధులను

# అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

### మహిళలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు...

### సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాలను నిలిపేయాలని ఒంగోలు లో కూటమి మహిళలు ర్యాలి..

**ఒంగోలు పల్లె సాక్షి న్యూస్ 11 జూన్ 2025** అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని సూచించారు. ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో ఆదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు ,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంగోలు నగరంలో చర్చి సెంటర్ నుండి అద్దంకి బస్ స్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది మహిళలు ,టీడీపీ అనుబంధ సంఘాల మహిళలు, జనసేన మరియు బీజేపీ మహిళా నాయకులు మరియు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ, హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య గా అభివర్ణించారు. జగన్ సతీమణి భారతి కూడా ఒక మహిళా అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే




విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ పార్టీలో మహిళలు ఉన్నా వారిని గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఇంట్లో కూడా మహిళలు , అడ బిడ్డలు ఉన్నారు అనే విషయాన్ని ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాలి. నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం




మంచిది కాదని హితవు పలికారు. మహిళలపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు సాక్షి ప్రతినిధులు, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు..

### విరివిగా సోలార్ మేళా పేరుతో అవగాహన సదస్సులను

# నిర్వహించండి : జిల్లా కలెక్టర్

**చిత్తూరు, జూన్ 10: (పల్లె సాక్షి ప్రతినిధి) :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా రాయితీతో సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవడం పై మరింత అవగాహన కల్పించడంలో భాగంగా క్లస్టర్ స్థాయిలో సమావేశాలను నిర్వహించి విరివిగా సోలార్ మేళా పేరుతో అవగాహనా సదస్సుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో ఎస్ఈ, నెడ్ క్యాప్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళ వారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు సంబంధించి



ట్రాన్స్ కో, నెడ్ క్యాప్, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, బ్యాంకర్ లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచడానికి సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ తో ఇంటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్ ను తిరిగి గ్రిడ్ కు అమ్ముకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చునని, ఈ విషయం పై అవగాహన పెంచడంలో భాగంగా క్లస్టర్ స్థాయిలో విరివిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ మొదట మొత్తం నగదును చెల్లించి తరువాత ప్రభుత్వం రాయితీ పొందే అంశం పై వినియోగదారులకు ఆసక్తి తగ్గుతున్నదని, ఇందుకు గానూ బ్యాంకులలో ఋణ సదుపాయం ద్వారా నెలవారీ వాయిదాలలో చెల్లింపులు చేసేలా బ్యాంకర్లు ఋణాల మంజూరుకు చొరవ చూపాలన్నారు. ప్రధానంగా ఎస్ సి, ఎస్ టి లకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ఇతర రాయితీ వివరాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసేందుకు మండల, గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి కమిటీలో డిఆర్డిఏ ఏపిఓ లు, ట్రాన్స్ కో ఏ ఈ లు, బ్యాంకర్లు ఒక కమిటీ గా ఏర్పాటు కావాలని అలాగే గ్రామ స్థాయిలో కూడా సచివాలయ సిబ్బంది డిఆర్డిఏ, మెప్మా వారి సిబ్బంది తో సంబంధిత బ్యాంకుల అధికారులతో కమిటీలు ఏర్పాటు అయి సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు వ్యక్తిగతంగా కమిటీ మాట్లాడి వారికి అవసరమైన ఋణ సహాయం నిమిత్తం సంఘాల లోని మహిళలకు స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ ల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టడంలో భాగంగా కమీటీలు ఏర్పాటు చేసి అవగాహన పెంచడం లో నిమగ్నం కావాలన్నారు. ట్రాన్స్ కో అధికారులు మొదట వారు వ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం, తద్వారా వారి సహోద్యోగులతో పాటు వారు నివాసం చుట్టు పక్కల వారు కూడా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ఆసక్తి చూపేలా దీని లాభాలను వివరించాలన్నారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ట్రాన్స్ కో, నెడ్ క్యాప్ ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయడం ద్వారా సూర్య ఘర్ పథకానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయగలరని, ఆ దిశగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎస్ ఈ ఇస్మాయిల్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ రయాజ్, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, ఎల్ డి ఎం హరీష్, వివిధ బ్యాంకు శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్బిఐ ఆధ్వర్యంలో

# రైతు సదస్సు

**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 11 జూన్ 2025** ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కొత్తపల్లి గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంక్ గిద్దలూరు మెయిన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొంబాయి కార్పొరేట్ సెంటర్ నుండి ఎజీఎం ముఖేష్ కుమార్ సింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ముఖేష్ కుమార్ సింహ



మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్లు అగ్రి లోన్లను ఉపయోగించుకొని ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సీతారామారావు, అగ్రి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గిద్దలూరులో ఘనంగా నందమూరి బాలకృష్ణ

# జన్మదిన వేడుకలు

**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 11 జూన్ 2025** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామా రావు గారి నట వారసుడు బసవతారక కాన్సర్ హాస్పి టల్ చైర్మన్, నటసింహం, హిందూపురం శాసనస




భ్యులు, పద్మశ్రీ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు తినిపించి నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కేవలం నటననే కాకుండా, మంచి సేవా దృక్పధంతో బసవతారక కాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ 50 ఏళ్లుగా విలక్షణమైన నటనతో అలరిస్తున్న బాలకృష్ణ భవిష్యత్తుతో మరెన్నో చిత్రాలు చేస్తూ అఖండ -2 ఘన విజయం సాధించాలని కోరుకుంటూ గిద్దలూరు నియోజకవర్గం తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.


### కుప్పం మునిసిపల్ పరిధిలోని సచివాలయాలను తనిఖీ చేసిన

# కుప్పం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, జూన్ 10,** కుప్పం పట్టణంలోని ఒకటవ సచివాలయం నుండి ఐదువసచివాలయాల ను తనిఖీ చేస్తూ ఈ నెల 21వ తారీకున యోగాంధ్ర స్థలాల ఏర్పాట్లును మంగళ వారం పరిశీలించిన కుప్పం మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు కుప్పం పురపాలక సంఘం పరిధిలోని కుప్పం పట్టణం 1 నుండి 5 సచివాలయాలు ఈరోజు ఉదయం కమిషనర్ గారు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు మున్సిపల్ పరిధిలో రైస్ కార్డులను ఆన్లైన్ చేయుట మరియు ఇతర సర్వీసులు గురించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రైస్ కార్డు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలని సచివాల య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వాట్సప్ గవర్నర్ సేవలు అందించుటకు ప్రయత్నం చేయాలని సూచించారు. సచివాలయం పరిధిలో సిబ్బంది హాజరు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. మరియు



పురపాలక పరిధిలోని 3 సచివాలయములలో (కుప్పం- 3, కుప్పం - 5 %డ% సామగుట్టపల్లి) ఆధార సెంటర్లు ఏర్పాటు చేసామని ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈనెల 21వ తారీకున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ప్రదేశాలు ఎంపిక చేసామని



అందుకు తగిన ఏర్పాట్లు వేసుకోవాల్సిందిగా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం సచివాలయ ల సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పల్లె సాక్షి APTEL 2022 / 16109 pallesakshi2022@gmail.com
బుధవారం 11 జూన్, 2025

## పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే
# రైతులు కోయండి : జిల్లా కలెక్టర్

**చిత్తూరు , జూన్ 10: (పల్లె సాక్షి ప్రతినిధి):** ఇతర రాష్ట్రాల నుండి వచ్చే తోతాపురి రకం జిల్లాలోకి రాకుండా నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత



అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, గుడిపాల మండలంలో ఫుడ్ అండ్ ఇన్,తస (TASA), గంగాధర్ నెల్లూరు మండలం లో జైన్ ఫ్యాక్టరీ లను పరిశీలించారు. ఈ సందర్భంగా గుడిపాల మండలం లో ఫుడ్ అండ్ ఇన్ కంపెనీలో తోతాపురి మామిడి రకం నకు సంబంధించి ప్రారంభమైన మామిడి సరఫరాను పరిశీలించి రైతులతో మాట్లాడారు.. గుడిపాల మండలం చిత్తూరు జిల్లాకు సరిహద్దుగా ఉండడం వల్ల ఇతర రాష్ట్రాల నుండి వచ్చే తోతాపురి మామిడి రకాన్ని జిల్లాలోకి రానికుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ విషయంలో ప్రాసెసింగ్ కంపెనీల యజమానులు కూడా స్థానికంగా ఉన్న తోతాపురి మామిడిని కొనుగోలు చేసే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తోతాపురిమామిడి ధర నిలకడగా ఉంటుందని రైతులు ఆందోళన చెందకుండా పక్వానికి వచ్చిన కాయల్ని మాత్రమే కోసి ప్రాసెసింగ్ కంపెనీలకు తరలించాలని ఈ విషయంను రైతులు పాటించాలన్నారు... రైతులు ప్రాసెసింగ్ కంపెనీలకు మామిడిని తరలించే సందర్భంలో వారి పేరును కచ్చితంగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం ద్వారా అందించే రాయితీని పొందేందుకు రైతులు ప్రాసెసింగ్ కంపెనీల వద్ద ఉన్న ఆర్ఎస్ కె ఇన్చార్జిల దగ్గర పేరు కచ్చితంగా నమోదు కావాలన్నారు. దీనితోపాటు రైతుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు,పాస్ బుక్ జిరాక్స్ ఈక్రాప్ బుకింగ్ అక్నాలెడ్జ్మెంట్ తప్పని సరిగా తీసుకురావాలన్నారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తోతా పురి మామిడికి ప్రకటించిన మద్దతు ధర కిలోకి 12 రూపాయలలో 8 రూపాయలు ప్రాసెసింగ్ కంపెనీల వాళ్ళు కచ్చితంగా చెల్లించాలని మిగిలిన 4/- రూపాయలు ప్రభుత్వం చెల్లించడం జరుగు తుందన్నారు. గంగాధర్ నెల్లూరు మండలంలో జైన్ ఫ్యాక్టరీలో రెండు యూనిట్‌లు ఉండగా రెండో యూనిట్‌ను కూడా ప్రారంభించే విషయాన్ని పరిశీలించాలన్నారు.. జిల్లా కలెక్టర్ పర్యటనలో చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు

## మామిడి గుజ్జు పరిశ్రమలను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చిత్తూరు జూన్ 10 : (పల్లె సాక్షి ప్రతినిధి):** మామిడి గుజ్జు పరిశ్రమలకు మామిడి తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సుమిత్



కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డితో కలిసి గుడిపాల మండలం లోని ఫుడ్ & ఇన్, టాఫ (TAFA) మరియు గంగా నెల్లూరు మండలంలో ఉన్న జైన్ మామిడి గుజ్జు పరిశ్రమలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి గుజ్జు పరిశ్రమలకు మామిడి తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మామిడి గుజ్జు పరిశ్రమలు పరిశీలించి అక్కడున్న మామిడి రైతులతో మామిడి గుజ్జు పరిశ్రమల వద్ద మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యాన్ని,అక్కడ ఉన్న అధికారులకు సూచించారు. మామిడిని గుజ్జు పరిశ్రమలకు తరలించే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. మామిడికి మద్దతు ధరకు సంబంధించిన బోర్డును ఏర్పాటు చేయాలని షిఫ్ట్ లు వారీగా ప్రతి మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద ఇద్దరు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. మామిడి తీసుకొచ్చిన రైతుల నుండి ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత ఫోన్ నెంబర్లు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహశీల్దార్లు డి టి లు, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు ,మామిదిగుజ్జు పరిశ్రమల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి
# బ్రహ్మోత్సవాలు

**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 11 జూన్ 2025** ప్రకాశం జిల్లా రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు. ఐదు



రోజులుగా ఘనంగా జరిగిన బ్రహ్మోత్సవాలకు భారీగా తరలి వచ్చిన భక్తులు. ఐదవ రోజు కంప బండి కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామస్తులు. శ్రీ చెన్నకేశవ స్వామి పేరు గలిగిన వ్యక్తులు కంపలో దొర్లి భక్తి చాటుకున్న భక్తులు. 24 సంవత్సరాల తర్వాత గ్రామంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్టుగా కమిటీ సభ్యులు వెల్లడి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి. కంప బండి కార్యక్రమాన్ని తిలకించేందుకు తరలివచ్చిన దాదాపు 15,000 వేల మంది భక్తులు

# కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యం : ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

### రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు

### సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు...ఏడాది పాలన పై స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు జూన్ 10 ( పల్లె సాక్షి ప్రతినిధి):** కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..., కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.., ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే కేంద్ర నుంచి వేల కోట్ల రూపాయల



నిధులను విడుదల చేయించి, పోలవరం ప్రాజెక్టు.., అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించి.., ఏపీ ప్రగతికి బాటలు వేసారని ఆయన తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు.., ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి.. శంకుస్థాపనలు చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతిని సాధించామని.., భవిష్యత్తులో ప్రజలు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తామని.. చెప్పడానికి తాను గర్వపడుతున్నట్లు చిత్తూరు ఎంపి ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతకు ఇదో నిదర్శనమన్నారాయన.

# అమరావతి మహిళలను కించపరిచేలా మాట్లాడటం తగదు

### మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...పాశం సంధ్యారాణి డిమాండ్

**గూడూరు,జూన్10(పల్లె సాక్షి ప్రతినిధి)** ప్రపంచంలోనే పేరొందిన అమరావతిని రాష్ట్ర రాజధానిగా మరో సింగపూర్








లా ఉండేలా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రమంలో అమరావతిలో ఉన్న మహిళలను వైసీపీకి చెందిన సాక్షి ఛానల్లో హిందూ సంస్కృతిని మరిచి మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి డిమాండ్ చేశారు.గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ వద్ద బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పట్టణంలో తెలుగు మహిళతో కలిసి ర్యాలీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరావతి రాజధానిపై వైసీపీ ఛానల్లో జర్నలిస్ట్ ముసుగులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అతి జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన ఘటన కేవలం సైకో జగన్ ప్రోత్సాహంతోనే జరిగిందని అలాంటి జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మార్చి యువత జీవితాలు నాశనం చేస్తే, కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనిత గంజాయి నిర్మూలనకు కృషి చేస్తుంటే, ఇటీవల జగన్ గంజాయి ముఠాకు మద్దతుగా వెళ్ళటం అతని సైకో మనస్తత్వానికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. మహిళలను దేవతలుగా పూజించే సంస్కృతిని అనుసరించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలను గౌరవించలేని జగన్ వేస్ట్ అని అన్నారు. టీడీపీది మహిళలను గౌరవించే సంస్కృతి అని, ఇటీవల వైఎస్ భారతిపై వ్యాఖ్యలు చేసిన కిరణ్ అనే నేతను టీడీపీ నుంచి సస్పెండ్ చేసి పోలీస్ కేసు పెట్టి జైలుకు పంపించామన్నారు. జగన్ గత 5సంవత్సరాల కాలంలో చేసిన అవినీతిపై ఇప్పుడు విచారణ జరుగుతుంటే ఈ విషయం నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇంత నీచానికి దిగజారాదని అన్నారు. సాక్షి ఛానల్, మహిళలను అవమానపరిచిన వారిద్దరిపై తక్షణమే కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. అనంతరం సాక్షి దినపత్రిక లను తగలబెట్టడం జరిగింది. సాక్షి మీడియాలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్,హెూమ్ మినిస్టర్, ఎస్పీ కమిషనర్ కూడా మీడియా ముఖంగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ,నియోజకవర్గ తెలుగు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఐతేపల్లి - రంగంపేట రోడ్డు విస్తరణ పనులు
# పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, జూన్ 10 (పల్లె సాక్షి ప్రతినిధి) :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఐతేపల్లి – రంగంపేట రోడ్డు విస్తరణ పనులను మంగళవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే



పులివర్తి నాని పరిశీలించారు. ఐతేపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికిన. ఐతేపల్లి మెయిన్ రోడ్ నుండి పులిత్తివారిపల్లి వరకు స్వయంగా ఎమ్మెల్యే వెళ్లి రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు విస్తరణలో నష్ట పోతున్న బాధితులు వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. 30 సంవత్సరాల తర్వాత ఐతేపల్లి – రంగంపేట రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. గత పాలకులు స్వార్ధ రాజకీయాల కోసం పనులు చేపట్టలేదన్నారు. రోడ్డు విస్తరణ చేస్తే మన ఊరు... మన పంచాయతీ బాగుంటుంది అని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఇల్లు నష్టపోతున్న వారందరికీ న్యాయం చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేంట కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించి, దళారీ వ్యవస్థను రద్దు చేయాలంటూ
# రోడ్ ఎక్కిన మామిడి రైతులు

**పాకాల, జూన్ 10 (పల్లె సాక్షి ప్రతినిధి) :** తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామలచెరువు నందు చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిపై మంగళవారం




మామిడి రైతులు ఆందోళన చేశారు తోతపూరి రకం మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మామిడి పరిశ్రమల యజమానులు కిలోకు 8రూపాయలు, ప్రభుత్వం రైతులకు 4 రూపాయలు ఇస్తానన్న జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని. జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా ఎక్కడ మండి యాజమాన్దారులు ఏ రకంగానూ రైతులను ఆదుకునే చర్యలు జరగడంలేదని రైతుల ఆందోళన చెందారు. రైతులు అధికంగా శ్రమించి పెట్టుబడులు వెచ్చించి మామిడి తోటల నుండి మండిలకు తీసుకొస్తున్న మామిడికాయలను కొనే దిక్కులేక పంటను ఎలా అమ్మాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. ఆగ్రహించిన రైతులు భారీ సంఖ్యలో దామలచెరువు హై స్కూల్ గేట్ నందు నేషనల్ హైవే దిగ్బంధించి ధర్నా చేపట్టారు. పాకాల తాసిల్దార్ సంతోష్ సాయి మరియు పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ రైతుల వద్దకు విచ్చేసి రైతుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, తాసిల్దార్ హామీతో రైతులు ఆందోళన విరమింపజేశారు.

# మదనపల్లి భూవివాదం

### కోర్టు తీర్పు ఉన్నా దాడులు చేస్తున్నారంటూ బాధితులు ఆవేదన

**మదనపల్లె( పల్లె సాక్షి ప్రతినిధి)** మదనపల్లి మండలం, కొల్లబైలు గ్రామంలోని సర్వే నెంబర్ 16లో ఉన్న 2 ఎకరాల 95 సెంట్ల భూమికి సంబంధించి దీర్ఘకాలంగా వివాదం కొనసాగుతోంది. భూమిపై తమకే హక్కు ఉన్నట్లు కోర్టు తీర్పు ఇచ్చినా, వ్యతిరేక వర్గం నుంచి కొనుగోలు చేసిన వ్యక్తుల నుండి నిత్యం బెదిరింపులు, దాడులు ఎదురవుతున్నాయని కొల్లబైలు గ్రామానికి చెందిన మంజునాథ ఆవేదన వ్యక్తం చేశారు. మంజునాథ తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 16లోని 2 ఎకరాల 95 సెంట్ల భూమి వారి తండ్రి కే. శ్రీనివాసులుకు వంశపారంపర్యంగా సంక్రమించింది. ఈ భూమికి సంబంధించి తలెత్తిన వివాదంపై న్యాయస్థానం తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, అంతేకాకుండా ఈ విషయంపై ఒక కమిషన్‌ను కూడా నియమించిందని ఆయన వెల్లడించారు. మదనపల్లి తాసిల్దార్ కార్యాలయం అడంగల్‌లో కూడా ఈ భూమిపై తమకే పూర్తి హక్కు ఉన్నట్లు ఎమ్మార్వో కూడా ధ్రువీకరించారని, ఎమ్మార్వో ఆఫీసులో కూడా ఈ



విషయంపై చర్చ జరిగిందని మంజునాథ పేర్కొన్నారు. అయితే, గతంలో తమ వ్యతిరేక వర్గం నుంచి ఈ భూములను కొనుగోలు చేసిన వ్యక్తులు తరచూ తమ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ఘర్షణకు దిగుతున్నారని మంజునాథ ఆరోపించారు. ఎవరైతే ఈ భూమిని కొన్నారో, వాళ్ళు అప్పుడప్పుడు నా మీద, మా ఇంటి మీదకు వచ్చి దాడి చేస్తున్నారు. మేము ఇంట్లో లేనప్పుడు కూడా వచ్చి ఘర్షణలకు దిగుతున్నారు. దీని వల్ల మా కుటుంబానికి వారి నుంచి తీవ్ర ప్రాణహాని ఉంది. మేము ప్రాణభయంతో జీవిస్తున్నాము," అని మంజునాథ వాపోయారు. కోర్టు తీర్పు స్పష్టంగా తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో తమకే హక్కు ఉన్నట్లు ధ్రువీకరణ ఉన్నప్పటికీ, దాడులు ఆగడం లేదని మంజునాథ ఆందోళన వ్యక్తం చేశారు. తమకు, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని, అక్రమంగా తమ ఆస్తిలోకి ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను, రెవెన్యూ అధికారులను కోరారు.

## ఆత్మకూరు పి. హెచ్. సి. ని సందర్శించిన జిల్లా ప్రోగ్రాం అధికారి, ఎన్సీడీ, జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్: జి.ఆంజనేయులు

**ఆత్మకూరు** : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్లోరోసిస్ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్స్ జి. ఆంజ నేయులు, మా ట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి మరియు ప్రజలకు ఫ్లో రోసిస్ పై అవగాహన కల్పించారు , ఉమ్మడి జిల్లాలో ఫ్లోరోసిస్ బాధి తులకు, చేతి కర్రలు,వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందజే శామని తెలియజేశారు, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్రస్థాయికి వెళ్లి, ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించి , ఆరోగ్య విద్య అందించాలని తెలియజేశారు, ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు మల్టీవిటమిన్ మాత్రలతో పాటు ఆహారపు అలవాట్ల గురించి తెలియజేయాలని పేర్కొ న్నారు, వాటర్ శాంపిల్ సేకరణ చేసి అవసరం ఉన్నవారికి పునరావాస పరికరాల పం పిణీ చేయాలనీ తెలియజేశారు, ఈ కార్యక్రమాన్ని స్థూల స్థాయిలో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ కిషోర్,ఆరోగ్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు,ఆశ,హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు

### అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో రేపు, ఎల్లుండి

## భారీ వర్షాలు కురిసే అవకాశం

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అనంతపురం** : అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఉమ్మడి జిల్లాల ప్రజలంతా సరైన జాగ్రత్తలు తీసుకుని అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### వేరుశనగ కాయలు పంపిణీ చేసిన

## మంత్రి, పల్లె సింధూర








**పుట్టపర్తి రూరల్** : పంపిణీకి సిద్ధంగా ఉన్న వేరుశనగ కాయలు నిల్వ ఉంచిన వ్యవసాయ గోడౌను మంత్రి సవితమ్మ మంగళవారం పరిశీలించారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పెడపల్లి సహకార సంఘం వ్యవసాయ గోడౌన్లో నిలువ ఉంచిన వేరుశనగ కాయలను మంత్రి, ఎమ్మెల్యే, పరిశీలించారు. కొంతమంది రైతులు నాణ్యత విషయంలో వ్యవసాయ అధికారులు, ఆర్డీఓ, చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడరాదని గౌడెంలో నిల్వ ఉంచిన వాటిలో తేమశాతం ఎక్కువగా ఉందని రైతులు తెలపగా పరిశీలించి రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద పరిశీలించే యంత్రాలు లేకపోవడంతో మంత్రి మిన్నకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్ డి ఓ సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి, సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## ఎమ్మెల్యే సత్యానంద రావు

**కొత్తపేట** : రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో నేడు పలు అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్ నుంచి 70 లక్షలు రూపాయల నిధులతో దేవరపల్లి నుండి కొత్తపాలెం లో నిర్మించనున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అలాగే గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుంచి 15.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సాయి అనాథ ఆశ్రమాన్ని...

## తనిఖీ చేసిన న్యాయమూర్తి

**కర్నూలు** : జాతీయరాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు కమిటీ సభ్యులైన శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్,రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలసి మంగళవారం నాడు కర్నూలు బుధవారపేట నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు.ఆశ్రమంలోనీ పిల్లలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవని అలాగే పరిశు భ్రతను పాటించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు.ఇకనుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీసిపిఓ శారద మరియు పద్మ డిస్ట్రిక్ట్ ప్రొబేషనరీ ఆఫీసర్ దివాకర్ పాల్గొన్నారు.

### పుట్టపర్తి అభివృద్ధి కోసం మనమంతా...

# కలసికట్టుగా పనిచేద్దాం

**ప్రజలకు ఉపయోగం లేని సమావేశాలు పెట్టడం ఎందుకు?... అర్ధాంతరంగా కౌన్సిల్ సమావేశం రద్దు**

**పుట్టపర్తి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర క్లాస్...సత్యసాయి బాబా 100 వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం**

**వాటికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయండి...స్థానిక ప్రజా ప్రతినిధుల ఆమోదంతోనే పనులు ఆమోదం తప్పనిసరి**

**సమస్యలు పునరావృతం అయితే సహించను....మున్సిపల్ కార్మికుల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం**

**శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య పనితీరు సక్రమంగా లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే ...పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం**

**పుట్టపర్తి అభివృద్ధికి 1 కోటి రూపాయలు నిధులు ఇచ్చిన జాయ్ లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులకు ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు**

**పుట్టపర్తి** : పుట్టపర్తి పట్టణాభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రభుత్వ మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై చర్చించిన అంశాలు పరిష్కారం కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగప డని సమావేశాలు పెట్టీ కాలాన్ని వృధా చేయడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అజెండా అంశాలు తమకు తెలియకుండా పెట్టడం మంచిది కాదని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా అజెండా పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పాలకవర్గం మెజార్టీ సభ్యుల అంగీకారం ప్రకారం కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతూ ఉండడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తో పాటు మున్సిపల్ పాలకవర్గం తీవ్ర అలసత్వం వల్ల పుట్టపర్తి అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావించామన్నారు. ఈ పాలకవర్గ అలసత్వంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాబా జయంతి వేడుకలకు సరైన ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు తదితర పనుల ఆమోదం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు , పాలకవర్గానికి సూచించారు. ఇకపై పుట్టపర్తి లోని ఆయా వార్డుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే అభివృద్ధి





పనులు అజెండాలో చేర్చాలని తెలిపారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన అంశాలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై మున్సిపల్ ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి తిరిగి పునరావతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉన్నాయని వీటి పనితీరు మెరుగుపరచాల్సిన బాధ్యత మున్సిపల్ కార్మికులపై ఉందన్నారు. వీటిపై పర్యవేక్షణ లోపించడం వల్ల పారిశుధ్యం పనులు సక్రమంగా అమలు కావడంలేదని ఇందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పుట్టపర్తి శానిటరీ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు పుట్టపర్తి నగరానికి వచ్చే రహదారులన్నీ గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తి పడమర గేటు వైపు రహదారి వెంటనే మరమ్మతులు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన రహదారులతో పాటు కాలనీలో వీధిలైట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి రహదారుల్లో ఉన్న డివైడర్లకు రంగులు వేయించాలని తెలిపారు. పుట్టపర్తి లో పారిశుధ్యం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులు ఆ ప్రాంతంలోని రహదారుల పనుల మరమ్మతులు చేపట్టి పుట్టపర్తిని సుందరికరణ పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు.చిత్రావతి రోడ్డు హారతి ఘాట్, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ సమీపంలో ఇంకా గుర్తించిన ప్రాంతాల్లో మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. కొన్నిచోట్ల మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి తాళం వేసి నిరుపయోగంగా ఉంచడాన్ని ఆ శాఖ అధికారులను తీవ్రంగా మందలించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు పోయిందని తెలిపారు. బాబా వేడుకలు మరో నాలుగు మాసాలలో ఉన్నాయని పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి సుమారు 10 లక్షల మందికి పైగా బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని తెలిపారు. ఆ జనాభా కు సరిపోయే విధంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పుట్టపర్తి మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి అభివృద్ధి కోసం రూ.105 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు, జిల్లా కలెక్టర్ చేతన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బాబా శత జయంతి ఉత్సవాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు చేపట్టే విధంగా అధికారులు ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి , లక్ష్మీపతి ,కౌన్సిలర్లు వెంకటరమణ ,నాగమణి ,జయప్ప , టిడిపి కౌన్సిలర్లు పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### యోగా పట్ల ప్రతి ఒక్కరికి...

## అవగాహన కల్పించాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం** : యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరం లోని అశోక్ నగర్



లో ఉన్న ఇండోర్ స్టేడియం లో యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా జరు గుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతిరోజు జిల్లా స్థాయిలో యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా ఆసనాలు, యోగా ఎస్సే, పోస్టర్లు, యోగా పెయింటింగ్, క్విజ్, గ్రూప్ యోగా, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, సాంగ్, తదితర విభాగాలలో యోగాపై కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో జూనియర్, యువత, సీనియర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### కాలం చెల్లిన నాణ్యత లేని బడి బస్సులపై

## చర్యలు తీసుకోవాలి : PDSU

**హిందూపురం** : స్థానిక పట్టణం లోని ప్రవేట్, కార్పొరేట్ పాఠశాల, కళాశాల లయాజమాన్యం విద్యార్థుల దగ్గర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో బస్సు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ అనుమతులు మరియు నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు నడుపుతున్న నాణ్యత లేని బడి బస్సులను సీజ్ చేయాలి అని పి డి ఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మరియు కాలం చెల్లిన, నాణ్యతలేని బడి బస్సులను నడుపుతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని బడి బస్సులలో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులను తరలిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బడి బస్సులను సీజ్ చేయాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి పీ డీ ఎస్ యూ పట్టణ నాయకులు రాజా, నాగేంద్ర, అనుదీప్, నరసింహమూర్తి, నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.



## నల్లమాడలో ఘనంగా పద్మభూషణ బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**బాలకృష్ణ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి**

**నల్లమాడ** : సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు తినిపించారు. పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బాలయ్య మంచి మనసున్న మహానేతని సేవకుడిగా మానవతావాదిగా, రాజకీయ నాయకుడిగా కొనసాగుతూ తెలుగు సినీ చరిత్రలో కథానాయకుడిగా 50 ఏళ్లకు పైగా నటుడిగా కొనసాగుతూ తనదైన ముద్ర వేసుకున్న నాయకుడని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా బాలయ్య కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్, కొట్లో మంజూ రెడ్డి, గన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వై నరసింహులు,






మైలే రామచంద్ర, శివ ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కె బి మంజునాథ్ రెడ్డి,డి హనుమంత్ రెడ్డి,పుట్ల రవీంద్ర, మణి కుమారి, మధుసూదన్ రెడ్డి,అరవింద్ బాబు, ఎం రవికుమార్, పాపారాయుడు, అశ్వక్ ఖాన్, సి అశోక్ కుమార్, అక్కులప్పనాయక్, పి ప్రతాప్, రామప్ప, పొరకల అభి, కేశవరెడ్డి ,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

పల్లె సాక్షి

బుధవారం 11 జూన్, 2025

## ఏపీలో ఉన్న పార్టీలు అన్ని బిజెపికి...
# కొమ్ముకాస్తున్నాయి

### కాంగ్రెస్ వల్లే రాష్ట్ర అభివృద్ధి వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలు

**పుట్టపర్తి** : ఏపీలో వామపక్షాలు మినహా అన్ని పార్టీలు మతతత్వ పార్టీ బిజెపికి కొమ్ముకాస్తున్నాయని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల విమర్శించారు.



మంగళవారం సాయి ఆరామంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనయతుల్లా అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న షర్మిల విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి, జిల్లాస్థాయి వరకు ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్న, విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ నిలబడాలన్న ఒక్క కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్షం అయిన వైసిపి బీజేపీతో అంట కాగుతున్నాయన్నారు. అధికారంలోకి రాకముందు జగన్ కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తారని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వస్తానే మోడీకి దాసోహం అయ్యాడు అన్నారు. అధికారంలోకి వస్తానే తల్లిని చెల్లిని జగన్ మరిచాడన్నారు. విజయమ్మని ఎప్పుడు అయితే దూరం పెట్టాడో ఆనాటి నుంచే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకు తాను మద్దతు ఇస్తున్నానని నాపై వైసిపి సైతానులు కొందరు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. బిజెపికి కొమ్ము కాసే ఏ పార్టీకి కాంగ్రెస్ మద్దతు ఇవ్వదన్నారు. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిజెపిని ఎప్పుడూ వ్యతిరేకించే వారిని ఆయన కొడుకుగా జగన్ దారి తప్పదని తాను మాత్రం కాదన్నారు. ఆనాడు జగన్ కోసం మండుటెండలో 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చే విధంగా సేవలు అందిస్తే అవన్నీ జగన్ మర్చిపోయాడన్నారు. వైసీపీ నేత రోజా మీపై రక్తసంబంధం కూడా కాదని కాంగ్రెస్ లో షర్మిలా ఉందని విమర్శలు చేస్తున్నారని విలేకరులు ప్రస్తావించగా రోజాకు రక్తసంబంధం గురించి ఏమి తెలుసు అన్నారు. నాపై ఎన్నో అబండాలు ఆ పార్టీ సైతానులు వేసిన భయపడేది లేదన్నారు. ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ముందు ఉండి నడిపించడానికి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు కోటా సత్యం, జిల్లా పార్టీ ఇన్చార్జ్ ఏఐసీసీ సభ్యుడు గణేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటీ శ్రీధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అధిక దిగుబడులు సాధించే విధిగా
# వ్యవసాయ అధికారులు సలహాలు ఇవ్వాలి

**"రైతులకు సకాలంలో నాణ్యమైన వేరుశనగ విత్తనం పంపిణీ"**

**పెడపల్లి లో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ**

**సూపర్ సిక్స్ పథకాలు సక్రంగా అమలు చేయుచున్నాము**

**మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ**

**పెడపల్లి** : వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తుందని రాష్ట్ర బీసీ



సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం లో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ గారులి ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి నెల వివిధ సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పంపిణీ చేయుచున్నామని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల కష్టాలు చూసి చంద్రబాబు నాయుడు, కృష్ణా జలాలను రాయలసీమకు అందజేసిన మహనీయుడని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు పండించిన పండ్లు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయని మంత్రివర్యులు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు ఉన్న ఉచితంగా డ్రిప్ పరికరాలు అందజేయడం జరిగిందని. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి 20 వేల రూపాయలు అంత చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. మంత్రివర్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, సర్పంచ్ మంగ్లీ బాయ్, జడ్పిటిసి మెంబర్ జి లక్ష్మీనరసమ్మ, ఆర్డీవో సువర్ణ సామకోటి ఆదినారాయణ, సోమశేఖర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఘర్షణను వృత్తికి ఆపాదించడం సరికాదు

**న్యాయవాది వృత్తిని అడ్డం పెట్టుకొని లక్ష్మయ్య పై అక్రమ కేసులు పెడితే సహించం...లా పట్టా రద్దు కై పోరాటం చేస్తాం.**

**వాల్మీకి బోయ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంభీం నాయుడు.**

**మంత్రాలయం జూన్ 10 టుడే పల్లె సాక్షి** భూ సంభందిత వ్యక్తి గత ఘర్షణను న్యాయవాద వృత్తికి ఆపాదించడం న్యాయవాది గురురాజ రావుకు తగదని ఈ విషయాన్ని బార్ అసోసియేషన్ గుర్తించాలని వాల్మీకి బోయ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంభూపాల్ నాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాఘవేంద్ర రావు లు సూచించారు. మంగళవారం స్థానిక ప్రైవేటు అథిది గృహం ఆ సంఘం ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది వృత్తిని అడ్డం పెట్టుకొని వాల్మీకి నాయకులు ,మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఈనెల 4తేదిన మాలపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ గురురాజ రావు ,మాజీ జడ్పిటిసి లక్ష్మయ్యల మధ్య భూములకు సంబంధించిన గొడవ జరిగిందనే విషయం తెలిసిందే అన్నారు. దాన్ని ఈ తగాదాలు ఇప్పటివి కాదని గత 2019 నుంచి జరుగుతూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఆస్తులకై జరిగిన వ్యక్త వ్యక్తిగత గొడవలు గానే చూడాలన్నారు. 2014లో గురురాజు రావు దాయాదుల భూమిని లక్ష్మయ్య కొన్నారని అసూయతో అప్పటి నుంచి వారి ఇద్దరి మధ్య గొడవలు చెలరేగాయని అన్నారు. , 2019 2022,2023 లో ఒకరిపై ఒకరు కేసులు ఉన్నాయని అవి ఇంకా కోర్టులో కేసులో నడుస్తున్నాయని అన్నారు. గురురాజ్ రావు పవిత్రమైన న్యాయవాది వృత్తిని అడ్డం పెట్టుకొని మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య కుటుంబం పై అక్రమ కేసులు పెట్టి



ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు . వ్యక్తిగత గొడవలను న్యాయవాది పై గొడవగా సృష్టించడం చాలా బాధాకరమన్నారు. గురురాజ రావు ఫిర్యాదు తో ఎమ్మిగనూరు ,అదోని బార్ అసోసియేషన్ స్పందించి ఆయనకు మద్దతు ఇవ్వడంతో పాటు లక్ష్మయ్య కేసు ను ఎవరూ తీసుకోకూడదని చెప్పడం బాధాకరమన్నారు. న్యాయవాదులు కూడా ఇది వ్యక్తిగత గొడవలు గానే పరిగణించాలన్నారు. న్యాయవాదులంటే మాకూ గౌరవం ఉందన్నారు. న్యాయవాది వృత్తిని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తే ఎమ్మిగనూరు, ఆదోని బార్ అసోసియేషన్ లకు మేము కూడా ఫిర్యాదు చేస్తామని, అలాంటి వారి లైసెన్సు రద్దు చేయాలని కోరుతామన్నారు. లా పట్టా రద్దు చేసేవరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాల్మీకి నాయకులు మాలపల్లి ఆర్ లక్ష్మన్న , చేపల నాగేష్ , మేకల మల్లేష్ , వీరారెడ్డి , డిసి తిమ్మప్ప , వరదరాజు , ఎంపిటిసి మేకల వెంకటేష్ , సుంకేశ్వరి గ్రామ నాయకులు రంగన్న ,గంగన్న , బీరప్ప ,నాగభూషణ్ ,నరసింహులు , వీరనాగప్ప ,బసప్ప , రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రశాంతతకు...
# భంగం కలిగించకండి

### డిఎస్పీ ఉపేంద్ర బాబు



**మంత్రాలయం జూన్ 10 టుడే పల్లె సాక్షి:-** గ్రామంలో ప్రశాంతతకు భంగం కలిగించకండి అంటూ డిఎస్పీ ఉపేంద్ర బాబు కోరారు. మంగళవారం మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలోని భీరప్ప దేవాలయంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న శ్మశాన వాటిక సమస్య పై ఇరువర్గాల వారు సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ ద్వారా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐ రామాంజులు ఎస్సై శివాంజల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య కు పరామర్శ

**మంత్రాలయం జూన్ 10 టుడే పల్లె సాక్షి:-** మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు లక్ష్మయ్య ను కోసిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు తోవి రామకృష్ణ, కోసిగి హీరో షోరూం



నిర్వాహకులు వీరేష్, నాయకులు నాడిగేని తాయన్న ఎస్ ఎం గోపాల్ రెడ్డి లు పరామర్శించారు. మంగళవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆయన్ను కలుకొని జరిగిన ఘటన పై ఆరా తీశారు. గ్రామంలో ఇటీవల జరిగిన న్యాయవాది గురురాజ రావు, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్యల మధ్య తగాదాలో గాయపడి ఆదోని లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న ఆయనకు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. భూములకు సంబంధించిన ఘర్షణను వ్యక్తిగతంగానే చూడాలని బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

## దళిత బాలిక అత్యాచార కేసులో
# మరో ఏడుగురు అరెస్ట్

**పుట్టపర్తి రూరల్:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లెలో దళిత మైనర్ బాలిక అత్యాచార కేసులో మరో ఏడుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న మీడియా సమావేశంలో వెల్లడించారు. మంగళవారం ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సిఐ రెడ్డప్పలతో కలసి సమావేశంలో మాట్లాడుతూ 15 ఏళ్ల బాలికపై సంయుక్తంగా శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కఠిన చర్యలు తీసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారని, బాధితురాలు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి ఇదివరకే కొంతమందిని ముద్దాయిలని అరెస్ట్



చేయడం జరిగిందన్నారు. ఈరోజు మళ్లీ ఏడుగురిని అరెస్టు చేశారని,మిగిలిన వారిని తొందరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులు రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లికి చెందిన బి.నాగరాజు కుమార్ బూడిద రాజేష్ (34),టి.ముత్యాలప్ప కుమారుడు తూము హేమంత్ (26), సి బి నారాయణ కుమారుడు చిన్న బాసి కార్తీక్ (18),బి. సల్లప్ప కుమారుడు బాసి సోనప్ప (46), బుడిద నాగరాజు కుమారుడు బుడిద రాజేంద్ర (29), కనగానపల్లి మండలం తల్లిమడుగు గ్రామం ముత్యాలప్ప కుమారుడు అంకె ముక్తానంది(23),లను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వీరుతోపాటు ఈ కేసులో ఒక మైనర్ ఉన్నాడని, జువైనల్ హోమ్ కు తరలిస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏ కేసు విషయంలోనైనా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని,పార్టీలకు ఆపాదించరాదని జిల్లా ఎస్పీ తెలిపారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయని, త్వరలోనే మిగిలిన అరెస్టులు జరుగుతాయని జిల్లా ఎస్పీవి.రత్న తెలిపారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నేరాల శాతం తగ్గుదల నమోదు అవుతుందని, ఏ నేరం జరిగిన దానిని రాజకీయ కోణంలో చూడరాదని కొన్ని పత్రికలు వాటిని రాజకీయాలకు అంటగట్టి ప్రచురిస్తున్నారని, వాటి వలన సమాజంలో బాధ్యత కోల్పోయిన వారమవుతామని తెలిపారు. మీడియా ప్రతినిధులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, పోలీసులు చేస్తున్న మంచి చెడులను పరిశీలించి, పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు.

# నీరు వృధా అవుతున్నా పట్టించుకోని అధికారులు

### సిపిఎం మండల కార్యదర్శి హెచ్ జయరాజు

**మంత్రాలయం జూన్ 10 టుడే పల్లె సాక్షి:** మండల పరిధిలోని కలుదేవకుంట చిలుకలడోణ గ్రామాల మధ్య ఎన్ఎపి స్కీం ద్వారా పంపిణీ చేయు నీటి పైపులైన్ ద్వారా నీరు వృధా అవుతున్నా పట్టించుకునే అధికారులే లేరని సిపిఎం మండల కార్యదర్శి హెచ్ జయరాజు బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర లు విమర్శించారు. మంగళవారం పైపు ల్కెన్ లీకేజీ వల్ల వృధా అవుతున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర నది నుంచి ఎన్ఎపి ఫిల్టర్ బెడ్ కు మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేసి అక్కడ నుంచి కలుదేవకుంట చిలుకలడోణ గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారని పైపు ల్కెన్ లీకేజీ వల్ల



మధ్యలోనే చాలా నీరు వృధాగా పోతుందని అందువల్ల గ్రామానికి నీరు సరిగా అందడం లేదని చెప్పారు. నిర్లక్ష్యం వీడి లీకేజ్ పైపును త్వరగా మరమ్మతులు చేయాలని కోరారు. గతంలో కూడా లీకేజీ మరమ్మత్తులు చేసినా కూడా ఫలితం లేకుండా గా పోతుందని కొత్త పైపులైను వేసి వేసి కలుదేవకుంట చిలుకలడోణ గ్రామా లకు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వెంటనే సంబంధిత అధికారులు పైప్ లైన్ లీకేజీ పనులు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పరిష్కరించాలని అధికారులను ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వారి వెంట బోయ వెంకటేశులు బోయ జడప్ప ఉన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## పార్టీ అధిష్టానం మేరకే బీసీలకు...
# మార్కెట్ యార్డ్ చైర్మన్ నిర్ణయించారు..!

**నందవరంలో మండల నాయకుల అందరి కష్టంతోనే టీడీపీకి మెజార్టీ వచ్చింది**


**అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యేతో మాట్లాడి చర్చించాలి**

**పార్టీలో సీనియర్లు పదవి ఉన్నా లేకున్నా కొనసాగుతున్నారు**

**మాధవరావు దేశాయ్ తన రాజీనామా వెనక్కి తీసుకుంటే బాగుంటుంది**

**నందవరం టిడిపి నాయకులు**

**నందవరం,జూన్,10,పల్లెసాక్షి** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకే నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా ఉన్న కురువ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి కురువ





మల్లయ్యను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నిర్వహించారని టీడీపీ నందవరం మండల నాయకులు ఖాసీం వలి, ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, రైస్ మిల్లు నారాయణరెడ్డి, చిన్న రాముడు, ధర్మపురం గోపాల్ లు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మాధవ రావు దేశాయ్ నా ద్వారా మెజారిటీ వచ్చిందని చెప్పడం శోచనియంగా ఉందన్నారు. మండలంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడితేనే మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు మెజారిటీ వచ్చిందన్నారు. మీకేమైనా అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యే గారితో మాట్లాడి చర్చించాలని ఇలాంటి ప్రకటనలు మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలోని సీనియర్లు ఉన్నారని వారు పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అసంతృప్తిలో పడి రాజీనామా చేసిన మాధవరావు దేశాయ్ మీ రాజీనామాను నిర్ణయించుకొని వెనక్కి తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు ఉంటుందని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. నందవరం మండలంలో ఏ నాయకుడు బాధలు లేదని అందరు సంతోషంగా ఉన్నారన్నారు. మండల నాయకులందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తున్నామని స్పష్టం చేశారు. మాధవరావు దేశాయి కూడా పార్టీలో చాలా కాలం నుండి ఉన్నారని అటువంటిది పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. అటువంటివారిని అండగా నిలవాల్సిన మేమందరం ఇలాంటి రాజీనామా ప్రకటనల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఏమన్నా మీ సమస్య ఉంటే మండల సీనియర్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే తో చర్చించి సమస్యకు పరిష్కారం చూసుకోవాలన్నారు. మేమంతా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నాం.. ఏమన్నా సమస్య ఉంటే ఆయనతో చర్చించి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నందవరం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే...
# తల్లి బిడ్డ క్షేమము..

**ఉప జిల్లా వైద్య, మరియు ఆరోగ్య శాఖ అధికారి.డాక్టర్ వి మల్లేష్**


**బద్వేలు, జూన్ : 10 : పల్లె సాక్షి ప్రతినిధి** పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమముగా ఉంటారు. ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి.డాక్టర్ వి మల్లేష్



మంగళవారం బద్వేలు మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభయన్ డాక్టర్ జె.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గర్భిణీ స్త్రీలను కష్టతరమైన కాన్పులకు సంబంధించిన గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతినెల తొమ్మిదో తారీఖున జరిగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో తీసుకొని వచ్చి సురక్షితమైనటువంటి కాన్పులు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు, ఉచిత వైద్యము, ఉచిత మందులు, ఉచిత రవాణా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రతినెల 9,10 వ తారీఖున జరుగుతుందని, మండలంలోని గర్భిణీ స్త్రీలు అందరినీ తీసుకొని వచ్చి ఒక్కసారైనా ప్రభుత్వ వైద్యశాల స్త్రీ నిపుణుల ద్వారా పరీక్షించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక ఆహారము యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు ఆరోగ్య సేవలు ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలైన ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం జననీ సురక్ష ప్రోగ్రామ్,గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లల వ్యాధి నిరోక టీకాలపై , ఐరన్ మాత్రల యొక్క ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు.. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లి పరిధిలోని కొంగలవీడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది శుభలేఖ,లక్ష్మీదేవి గర్భిణీ స్త్రీలందరికీ పౌష కాహారము అందజేశారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె కు మున్సిపల్ వైస్ చైర్మన్,
# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సంఘీభావం..!

**ఎమ్మిగనూరు:- జూన్ 10 పల్లెసాక్షి** సమస్యల సాధన కోసం గత కొద్ది రోజులుగా నిరవధిక సమ్మె కు దిగిన మున్సిపల్(ఇంజనీరింగ్, టెక్నికల్ నాన్ టెక్నికల్) కార్మికులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ సంఘీభావం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేపడుతున్న కార్మికుల శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సందర్శించి సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం సత్వరమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అత్యవసర విభాగమైన నీటి సరఫరా, వీధి దీపాల





నిర్వహణలో రేయింబవళ్ళు అవిరామముగా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం కింద రూ.29200ల జీతాన్ని చెల్లించాలన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కార్మికులను భాగస్వామం చెయ్యాలని, 15 సంవత్సరాల పై బడి విధులు నిర్వహిస్తున్న కార్మికులను క్రమంబద్ధీక రించాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతర న్యాయమైన డిమాండ్ల పై సైతం ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్మికుల సమస్యలను కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకువచ్చి వారి డిమాండ్లను పరిష్కరించాలని కౌన్సిల్ లో తీర్మాణం చేసి సంబంధిత కాపీని ప్రభుత్వానికి పంపుతామని మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ యుకె. రాజశేఖర్ పాల్గొన్నారు.

# ముగిసిన కిశోర బాలికల ఉత్సవాలు

**ఉయ్యాలవాడ, జూన్ 10:( టుడే పల్లె సాక్షి)** మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో మే నెల రెండవ తేదీ నుండి జరుగుతున్న కిశోర బాలికల ఉత్సవాలు మంగళవారం



ముగిశాయి. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సరస్వతి మాట్లాడుతూ బాల్యవివాహాల నియంత్రణ సమాజంలో అందరూ బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా జరిగె అనర్థాలను చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందచజేస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు రాజేశ్వరమ్మ, ఖాసింబి, పకూర్ బి, గురులక్ష్మిలు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను...
# సద్వినియోగం చేసుకోండి

**ఉయ్యాలవాడ, జూన్ 10:( టుడే పల్లె సాక్షి)** మండలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



సూచించారు. మంగళవారం మండలంలోని ఇంజేడు గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. పది మందికి ఆధార్ లో మార్పులు, చేర్పులు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని మాయలూరు, సుద్ధమల్ల, అల్లూరు, ఇం జేడు గ్రామాలలో ఈనెల 12వ తేదీ వరకు ఆధార్ కేంద్రాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనం ప్రమాదంలో వ్యక్తి మృతి

**బద్వేలు, జూన్ 10: పల్లె సాక్షి ప్రతినిధి** వైయస్సార్ కడపజిల్లా గోపవరం మండలంలోని బేడుసుపల్లి గ్రామానికి చెందిన అట్లూరి వెంకటయ్య (45) ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకొంది. అట్లూరి వెంకటయ్య గ్రామం నుండి చెన్నవరం పనిమీద వెళ్లి తిరుగు ప్రయాణంలో బేడుసు పల్లె సమీపంలో వెలుతుండగా బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభానికి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో



బద్వేలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించారు, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. మృతునికి భార్య, పాప ఉన్నారు.అందరితో కలివిడిగా ఉండే వెంకటాయ్య మృతితో గ్రామంలో విషాద చాయిలు అలముకున్నాయి..

## దేవిబెట్ట గ్రామం లో అంగన్ వాడి సెంటర్ -1లో
# అంగన్వాడీ “పిలుస్తోంది.. కార్యక్రమం

**ఎమ్మిగనూరు జూన్ 10, పల్లె సాక్షి** : ఎమ్మిగనూరు మండల పరిధిలోని దేవిబెట్ట గ్రామం లో అంగన్వాడీ సెంటర్ – I నందు ఐసీడీస్ సూపర్వైజర్ ప్రీతి ఆధ్వర్యంలో అంగన్వాడీ



వర్కర్ వి. సుమిత్ర దేవి,సి. ఇందిర, ఎస్. నరసమ్మ ఎ ఎన్ ఎం సుమలత పాల్గొని”అంగన్వాడి “పిలుస్తోంది “ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గ్రామం లోని ప్రధాన వీధుల గుండా అంగన్వాడి “పిలుస్తోంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీస్ సూపర్వైజర్ ప్రీతి మాట్లాడుతూ గ్రామం లో ప్రతి మూడు సంవత్సరాలు నిండి ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు కావాలని, ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం తో ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో....
# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

**పి.రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**ఎమ్మిగనూర్ జూన్ 10 పల్లె సాక్షి** కేంద్ర,రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య తెలిపారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజక







వర్గాల జనరల్ బాడీ సమావేశం కేర్ బజార్ నందు మంజునాథ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య గారు కర్నూలు జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య గారు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ము నెప్ప హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి రామచంద్రయ్య గారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం, పెట్టి చాకిరికి వ్యతిరేకంగా,దున్నేవాడికే భూమిని పంచాలని భూసంస్కరణలు అమలు చేయాలని,దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) జాతీయ మహాసభలు సెప్టెంబర్ మాసంలో పంజాబ్ రాష్ట్ర రాజధాని అయినటువంటి చండీగర్ లోను,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఒంగోలులోను,జూలై 28 29 తేదీల్లో జరుగు కర్నూలు జిల్లా మహాసభలను అలాగే క్షేత్రస్థాయిలో అన్ని శాఖ మాసములను మండల మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కుటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందని వారు విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో దేశంలో పేదరికం,దారిద్రం,నిరుద్యోగ సమస్య పెరిగిపోయాయని వాటిని పట్టించుకోకుండా మతం పేరుతో,ప్రాంతాల పేరుతో మైనార్టీలపై దాడులు చేస్తూ మెజారిటీ హిందువులను రెచ్చగొడుతూ దేశంలో మతసామరస్యానికి,లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నారని వారు విమర్శించారు. దేశంలో ఆదానీ, అంబానీలు లాంటి కార్పొరేట్ శక్తుల సంపద పెరుగుతుంటే దానినే దేశ సంపద చెప్పుకోవడం సిగ్గుచేటు అని 140 కోట్ల జనాభాలో 30 శాతం మంది అర్థ,ఆకలి తో అలమటిస్తున్నారని నివేదికలో వెల్లడిస్తున్నాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయని లాభసాటిగా చేయడానికి స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తే దేశంలో ఆర్థిక సంక్షోభం వస్తుందని చెప్పినట్టు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 62 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలలో ఎలా రద్దు చేశారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ఉచిత గ్యాస్ తల్లికి వందనం లాంటి సూపర్ సిక్స్ బతకాలని అమలు చేయడంలో విఫలం చెందారని వారు విమర్శించారు.” ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్టు” 80 వేల కోట్లతో గోదావరి వెనకచర్ల నిర్మాణాన్ని చేపడతామని చెప్పడం ఎంతవరకు సమంజసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్నటువంటి హంద్రీనీవా, గాలేరు నగరి, వేదవతి, గుండ్రెవల, గురు రాఘవేంద్ర, ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి అని, కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారని వారు విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి,భాస్కర్ యాదవ్, పంపన్న గౌడ్ తిమ్మాపురం సిపిఐ సర్పంచ్ మహేశ్వరి, మహిళా సమైక్య నాయకురాలు వీరమ్మ,పెద్ద కడూరు మండల కార్యదర్శి వీరేష్,కోసిగి మండల కార్యదర్శి గోపాల్ మంత్రాలయం మండల కార్యదర్శి నాయక్,ఎమ్మిగనూరు మండల సహాయ కార్యదర్శి రాజు నందవరం మండల కార్యదర్శి గిడ్డయ్య, గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, మద్దిలేటి నాయుడు, సోమేశ్వర్ రెడ్డి , రెండు నియోజకవర్గాల ప్రజలు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# సైబర్ నేరగాళ్లు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్పై నిరంజన్ రెడ్డి గ్రామస్తులకు పలు సూచనలు

**పెద్దకడబూరు,జూన్,10,టుడే పల్లెసాక్షి** మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో మంగళవారం వాహనదారులకు మరియు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. వాహనాల నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదమని గ్రామ ప్రజలకు తెలియ జేశారు.. అదేవిధంగా వాహనదారులు డ్రింక్ అండ్ డ్రైవ్ చేయకూడదని హెచ్చరించడం జరిగింది. వాహనదారులు మందు తాగి డ్రైవ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.. వాహన దారులు ఓవర్ స్పీడ్ పోవడం అత్యంత ప్రమాదకరమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షుడు జి బజారప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరులో బుట్టా ఫౌండేషన్
# ఉచిత భోజన కార్యక్రమం..

### డీఎస్సి అభ్యర్థుల కోసం అభినందనీయ సేవలతో ముందుంటున్న బుట్టా ఫౌండేషన్





**ఎమ్మిగనూరు, జూన్ 10 పల్లె సాక్షి** డీఎస్సి పరీక్షల కోసం ఎమ్మిగనూరుకు వచ్చిన అభ్యర్థుల కోసం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం కొనసాగుతోంది. మంగళవారం మునిసిపల్ వైస్ చైర్మన్, వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్ పాల్గొని అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ"బుట్టా శివ నీలకంఠ గారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మందికి శక్తినిస్తోంది. చదువుపై పూర్తి దృష్టి సారించేందుకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంది," అన్నారు.అభ్యర్థులను ఉద్దేశించి ం "ఎలాంటి సంకోచం లేకుండా వచ్చి భోజనం చేయండి. మీ విజయం కోసమే ఈ సేవలు. బుట్టా ఫౌండేషన్ తరఫున అల్ ది బెస్ట్ తెలిపారు.

# ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**వెల్దుర్తి జూన్ 10 ( పల్లె సాక్షి)** మండలంలోని యాదరల్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ టోపుల ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవి మ్మ శ్రీ ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు మాజీ. ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతాంగం చల్లగా ఉండాలని పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో యాదవ వైసిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు
# స్వాగతించండి..

**ఎమ్మిగనూర్ జూన్ 10 పల్లెసాక్షి** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఉదయం 9:30 నిముషాలకు ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ నుంచి గుడేకల్ సచివాలయం వరకు పాదయాత్ర చేసి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం వల్ల ప్రజల అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు తెలియపరిచే భారీగా పాదయాత్ర చేసే కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి మీరు మీ గ్రామ/వార్డు కమిటీలు,బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, కుటుంబ సారధులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.



## బద్వేలు బస్టాండులో ఉన్న
# కూల్ డ్రింక్స్ షాపులో చోరీ..

### 15వేల రూపాయల నగదు, 40 వేల రూ, ల విలువ చేసే సామాగ్రి దోపిడీ

**బద్వేలు, జూన్ :10: పల్లె సాక్షి** వైస్సార్ కడప జిల్లా బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ లోని కూల్ డ్రింక్ షాప్ లో సోమవారం రాత్రి చోరీకీ పాల్పడిన దుఃడగులు స్లాబ్




పైభాగాన రేకులు తొలగించి చోరీకీ తెగపడ్డ దుండగులు.షాపులోని క్యాష్ కౌంటర్ లో ఉన్న 15వేల రూపాయల నగదు 40 వేల రూపాయలు విలువ చేసే సామగ్రిని దోచుకెళ్లిన దొంగలు.నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండి. రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ ఉన్నా కూడా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చోరీ జరగడం లోకల్ దొంగల పనే అయి ఉంటుందంటున్న స్థానికులు. ఏది ఏమైనా పోలీసుల విచారణలో ఎవరీ దొంగలు అనేది తేలుతుంది.

## ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో వైఫల్యం చెందిన
# మున్సిపల్ అధికారులు

### బద్వేలులో ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన యోగాంధ్ర కార్యక్రమం...
### డివైఎఫ్ఐ ఆరోపణలు

**బద్వేలు, జూన్ : 10 : పల్లెసాక్షి ప్రతినిధి** కడప జిల్లా బద్వేలు పట్టణంలో మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పర్యటించి నిరుపయోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ 2014లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి బద్వేలు మున్సిపాలిటీకీ కేటాయించిన బహిరంగ వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో స్థానిక మున్సిపల్ అధికారులు,పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని, వ్యాయామ పరికరాలను సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయకుండా మూలనపడేయడంతో అవి తృప్పుబట్టి పోయాయని, కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు శారీరకంగా,మానసికంగా ఉత్తేజంగా ఉండుటకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం బద్వేలు మున్సిపాలిటీలో ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని విమర్శించారు. నిజంగా ప్రజా ఆరోగ్యం పై చిత్తశుద్ధి ఉంటే మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో తగిన శ్రద్ధ చూపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు యస్.ప్రవీణ్ కుమార్, యువరాజు, సహాయ కార్యదర్శి నరసింహ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో రైతులు పొలాలలో...
# విత్తనాలు వేస్తున్నారు

### సబ్సిడీ కింద విత్తనాలు మందులు అందించాలి

**వెల్దుర్తి జూన్ 10 ( పల్లె సాక్షి )** మండలంలో గ్రామాలలో రెండు మూడు రోజుల కిందట వర్షాలు పడడంతో రైతులు స రా సురిగా విత్తనాలు పొలాల్లో వేస్తున్నారు. ఈ సంవత్సరం 15 రోజులు ముందుగానే రైతులు పొలాల్లో విత్తనాలు వేస్తున్నారు. వర్షా లు పడడంతో రై తులు వారి కులా ల్లో విత్తనాలు వేస్తున్నారు. కంది. పత్తి. ఆముదం పంటలు వేస్తు న్నారు ఏరువాక పున్నం రాక ముందే ఈ సంవత్సరం పొలాల్లో విత్తనాలు వేస్తున్నారు మరి కొందరు రైతులు విత్తనాలు దొరకక విత్తనాల కోసం వేచి ఉన్నారు. ప్రభుత్వం 90% సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందజేయాలని అలాగే ఎరువులను కూడా 50% సబ్సిడీతో మందులు అందజేయాలని మంచి విత్తనాలు ప్రభుత్వం అందజేయాలని రైతులు కోరుతున్నారు. రైతుకు రైతు భరోసా త్వరగా వెయ్యాలని రైతుల పొలాలకు పెట్టుబడులకు సహాయం అవుతుందని రైతులు అంటున్నారు



## వైఎస్ షర్మిల రెడ్డి పర్యటన...
# విజయవంతం చేయాలి : (ఖాదర్ బాషా)



**వెల్దుర్తి జూన్ 10 ( పల్లె సాక్షి )** కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూల్ పర్యటన విజయవంతం చేయాలని ఖాదర్ భాషా తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా %ఎ%జిల్లాల పర్యటనలో భాగంగా కర్నూలుకు రానున్నారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ షర్మిల రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అలా ప్రకాష్ తెలిపారు

## బద్వేలు ఖాజీ 2గా మౌల్వి మహమ్మద్ రఫి
# నియామకం..

**బద్వేలు, జూన్ : 10 : పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు ఖాజీ2గా మౌల్వి మహమ్మద్ రఫిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో మంగళవారం ఆయన పలువురు ముస్లిం పెద్దల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.అనంతరం టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతు బద్వేలు పట్టణంలో ముస్లిం జనాభా అధికంగా వున్న దృష్ట్యా వారి సౌకర్యార్థం అదనంగా మరొక ఖాజీ వుంటే బాగుంటుందని తెలపడంతో,ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి వుందన్నారు.వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వెంగళరెడ్డి,షేక్ మహబూబ్ బాష, తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాష, టిడిపి మైనారిటీ పట్టణాధ్యక్షులు ఎస్ ఎం బాష,జమాల్ వలి ( అమీర్ సాహెబ్ ), రసూల్,ఆవాజ్ నాయకులు ఎస్ ఏ సత్తార్, ఖాదర్ వలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి మీడియాలో వచ్చిన వ్యాఖ్యలకు నిరసనగా కడపలో
# మహిళలతో ర్యాలీ, నిరసనలు

**కడప బ్యూరో, జూన్ : 10 : పల్లె సాక్షి** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంత మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి చెందిన సాక్షి మీడియాలో వచ్చిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో, వైసిపి మీడియా సాక్షిలో వచ్చిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం కడప జిల్లాలో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కడప నగరంలోని సంధ్య సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు సాగింది. వందలాది మంది మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వారు సాక్షి మీడియా, వైసిపి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని, అందుకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.






# రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు తిప్పికొట్టడం ఖాయం..!!

## ఎమ్మెల్యే శ్రీ వై.బాలనాగిరెడ్డి గారు

### వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు గురురాజ రావును పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి దంపతులు

**మంత్రాలయం, జూన్,10,టుడే పల్లెసాక్షి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం కూటమి ప్రభుత్వం అమలు పరచడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు తిప్పికొట్టడం ఖాయమని ఎమ్మెల్యే శ్రీ వై. బాలనాగిరెడ్డి గారు అన్నారు. ఆదివారం ఉదయం మంత్రాలయం మండలం మాలపల్లి నందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఆర్ లక్ష్మయ్య వర్గీయుల దాడిలో తీవ్రంగా గాయపడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాలపల్లి యంకె గురురాజరావును, స్వామి వాళ్ళ నాన్న జగన్నాథ్ రావును మంగళవారం ఎమ్మిగనూరు నందు ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు, సతీమణి/కాచాపురం సర్పంచ్ శ్రీమతి వై జయమ్మ గార్లు పరామర్శించి,దాడి జరిగిన విషయాన్ని మరియు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి



గారు మాట్లాడుతూ,పార్టీ తరఫున మరియు తమ కుటుంబం తరఫున గురురాజరావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి వెంట పరామర్శించిన వారిలో మంత్రాలయం మండల



కన్వీనర్ బీమారెడ్డి,మండల నాయకులు బూదురు మల్లికార్జున రెడ్డి తదితరులు ఉన్నారు

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com